దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
గురువారం । 5 । జూన్ । 2026

ఎ.ఐ.కె. ఎం. ఎస్ జిల్లా కమిటీలోకి మూడు మాలు, పూనెం కోటయ్య ఎన్నిక

తొలి సమయం, కొమరారం:జూన్, 04:

అఖిల భారత రైతుకూలి సంఘం () భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలోకి ఇల్లందు మండలం కొమరారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ మూడు మాలు, మర్రిగూడెం గ్రామానికి చెందిన పూనెం కోటయ్య ఎన్నిక కావడం పట్ల స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.జూన్ 3న సారపాకలో జరిగిన జిల్లా మహాసభలో వీరిద్దరూ జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం మూడు మాలు ఇల్లందు మండల కార్యదర్శిగా, న్యూడెమోక్రసీ పార్టీ కొమరారం గ్రామ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.పోడు భూముల సమస్యలు, రైతాంగ హక్కుల కోసం పోరాడిన మూడు మాలు జిల్లా కమిటీలో ఎన్నిక కావడం సంతోషకరమని , న్యూడెమోక్రసీ నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై మరింత సమర్థంగా పోరాడుతూ రైతాంగ ఉద్యమాలను బలోపేతం చేయాలని నాయకులు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

చట్టసభల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్‌తోనే సాధికారత సాధ్యం: ఎన్ఎఫ్ఐడబ్ల్యూ

తొలి సమయం, వనపర్తి:జూన్, 04:

చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి గీత పేర్కొన్నారు.గురువారం వనపర్తి జిల్లా కార్యాలయంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ 72వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ కళావతమ్మ జెండా ఆవిష్కరించారు. సభలో నాయకులు మాట్లాడుతూ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు కేవలం 33 శాతం రిజర్వేషన్ సరిపోదని, మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రత్యేకంగా పార్లమెంటులో ప్రవేశపెట్టి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై హత్యలు, లైంగిక దాడులు, వేధింపులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిందితులకు కఠిన శిక్షలు పడేలా మహిళలు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.మహిళలపై లింగ వివక్ష ఇంకా కొనసాగుతోందని, బాలికల విద్య, అభివృద్ధికి సమాజం ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళలు అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడినప్పుడే హక్కులు సాధించగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ఇన్‌చార్జి రమేష్, ప్రధాన కార్యదర్శి గీత, పట్టణ కో-కన్వీనర్ శిరీష, నాయకులు శ్రీదేవి, వెంకటమ్మ, సాయిలీల, నాగమణి, వార్డు సభ్యురాలు సుజాత, శాన్వి, బబ్బి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరుతో లక్షల వసూళ్లు..? నిరుద్యోగుల ఫిర్యాదులతో కలకలం

తొలిసమయం, మహబూబాబాద్:

ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి వంద మందికి పైగా యువత నుంచి రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేసినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. మొత్తం రూ.20 నుంచి రూ.25 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మేడ్చల్ మల్కాజ్గిరి, భువనగిరి, నల్గొండ జిల్లాలకు చెందిన పలువురు వ్యక్తులపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉద్యోగ భద్రత హామీ ఇచ్చి డబ్బులు తీసుకున్నప్పటికీ ఉద్యోగాల విషయంలో స్పష్టత లేకపోవడంతో మోసం జరిగినట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. బాధితులు రసీదులు, వీడియోలు, ఫోన్ సంభాషణల ఆధారాలను పోలీసులకు అందజేసినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు విచారణ అనంతరం పూర్తి వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

ప్రమాదం అంటావా.....?

తొలి సమయం, వనపర్తి జూన్ 04

ఎవరిదిరా.ప్రాంతీయవాదం మాది ముమ్మాటికి జాతీయవాదం.తెలంగాణ రాష్ట్రం ఆషామాషీగా రాలేదు.మా బిడ్డల ఆత్మబలిదానాల త్యాగఫలం.తెలంగాణ ప్రజల మనోభా వాల్ని చులకన చేస్తే బిడ్డా నాలుకలు తెగ్గోస్తాం. సింగిరెడ్డి.నిరంజన్ మాజీ మంత్రివర్యులు నలిగిపోయి, నష్టపోయి, సహనం నశించి పోరాడి సాధించుకున్న రాష్ట్ర ప్రజల మనోభావాలను కించపరుస్తూ ప్రాంతీయ వాదం ఉగ్రవాదం కంటే ప్రమాదం అంటావా తస్మాత్ జాగ్రత్త అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గర్జించారు.దేవరకద్ర నియోజకవర్గ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం ఇంచార్జ్ ఆలా.వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఇట్టి సమావేశములో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉద్వేగభరితంగా ప్రసంగిం చారు. పొట్టిశ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధనకోసం ఆత్మార్పణ చేసుకోవడం ప్రాతీయవాదం అయితే మీరే నిజమైన ఉగ్రవాదులు అని ఘాటుగా విమర్శించారు. యూనియన్ ఇండియా సర్వ స్వతంత్ర రాజ్యం మా తెలంగాణ అని మీ స్వార్థం కోసం మమ్మల్ని ఉమ్మడి రాష్టములో కలుపు కొని మా సంస్కృతి,సాంప్రదాయాలకు,మా జీవన విధానాన్నికి భంగం కలిగించి అభివృద్ధిలో వివక్షత చూపడం వల్ల సుదీర్ఘ పోరాటంతో మా బిడ్డల ఆత్మ బలిదానాలతో రాష్ట్రం సాధిం చుకున్నామని అటువంటి మమ్మల్ని అవమానిస్తే బిడ్డా నాలుకలు తెగ్గోస్తాం అని హెచ్చరించారు. ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడానికి కాంగ్రెస్ పార్టీ 420హామీలు,6 గ్యారెంటీలు ,11డిక్లరేషన్లు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. ధాన్యం కొనుగోలు చేయ డంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని 4సార్లు రైతు బంధు ఎగ్గొట్టిందని,తులం బంగారం నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు,మహిళలకు 2500,నిరుద్యోగ భృతి,విద్యార్థినులకు స్కూటీలు,విద్యా బరోసా ఎగ్గొట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ఉసురు పోసు కుందని తగిన సమయములో ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. సభ్యత్వ నమోదు యజ్ఞంలా సాగించాలి.బి.ఆర్.ఎస్ పార్టీ సామాజిక,ఆర్థిక అభివృద్ధి శరవేగంతో కొనసాగించిందని ప్రజల పక్షాన నిలిచే బి.ఆర్.ఎస్ పార్టీ పదికాలలు సేవా చేయాలంటే సంస్థాగత నిర్మాణం పటిష్టంగా ఉండాలని కాబట్టి సభ్యత్వ నమోదు పారదర్శకంగా ఉండాలని గౌరవ నిరంజన్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమములో మాజీ హోమ్ మినిస్టర్ మహమూద్ పాషా,గారు రాష్ట్ర కార్యదర్శి మెట్టు.శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పల్లె రవి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి 5న ధర్నాను విజయవంతం చేయాలి: టీపీటీఎఫ్

తొలి సమయం, ఇల్లందు;జూన్, 04:

తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 5న హైదరాబాద్‌లోని సుందరయ్య పార్క్ నుంచి ఇందిరా పార్క్ వరకు నిర్వహించనున్న ర్యాలీ, ధర్నా కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఇల్లందు మండల అధ్యక్షుడు భూక్య వెంకట్రాం పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యారంగంలో నెలకొన్న పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రాంతాల్లోని రెసిడె న్షియల్ పాఠశాలలను కొనసాగిస్తూ, యంగ్ ఇండియా ఇం టిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల స్థాపనను నిలిపివేయాలని కోరారు.అన్ని ప్రాథమిక పాఠశాలల్లోనే ప్రమాణాలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులను నియమించాలని, విద్యాశాఖ విడుదల చేసిన ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను తక్షణమే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతులను కల్పించాలని కోరారు. పాఠశాల విద్యా శాఖలో ఖాళీగా ఉన్న ఎంఈవో, డీఈవో తదితర పోస్టులను భర్తీ చేసి పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు కేటాయింపులు 7.2 శాతాన్ని దాటలేదని ఆయన విమర్శించారు. విద్యారంగ అభివృద్ధికి కనీసం 20 శాతం బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులను మెరుగుపరచడంపై దృష్టి సారించకుండా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లపై భారీ వ్యయం చేయడం కంటే, ఆ నిధులతో వెనుకబడిన వర్గాల విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయవచ్చని భూక్య వెంకట్రాం అభిప్రాయపడ్డారు.విద్యారంగ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న జూన్ 5 ధర్నాకు ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలపాలని ఆయన కోరారు.

డా సతీష్ యాదవ్ ఆలయ శాశ్వత సభ్యత్వం స్వీకరణ

తొలి సమయం, వనపర్తి జూన్ 04

ధర్మశాస్త్ర పరిరక్షణకు కట్టుబడి ఉంటాం. అయ్యప్ప స్వామి ఆలయంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా సతీష్ యాదవ్ ఆలయ శాశ్వత సభ్యత్వం స్వీకరణ. సందర్భంగా ఉద్ఘాటన పాల్గొన్న ఐక్యవేదిక నాయకులు ఈరోజు ఉదయం రాజనగరం దగ్గర ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం సందర్శించి ఇక్కడ ఉన్న మిత్రులు చందు స్వామి, అనిల్ స్వామి, కృష్ణ సాగర్ స్వామి సూచన మేరకు ఆలయ పూజారికి, అధ్యక్షు డు ముత్తు స్వామికి 20116 రూపాయలు ఇచ్చి ఆలయ శాశ్వత సభ్యత్వం తీసుకో వడం జరిగింది. వనపర్తికి పడమటి భాగంలో ఉన్న ఈ ఆలయ అభివృద్ధికి మిత్రుల సహకారం తీసుకుంటామని ఇక్కడ జరిగే అభివృద్ధికి మేము కూడా పాల్గొంటామని సతీష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు కొత్త గుల్ల శంకర్ టిడిపి, రాజనగరం రవి బిజెపి, శివకుమార్ బిఆర్ఎస్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, మాదకద్రవ్యాలు , బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

- పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత.
- ప్రతి రైతు పంట మార్పిడి విధానం వైపు మొగ్గు చూపాలి, సేంద్రియ ఎరువులు ప్రకృతి వ్యవసాయం చేయాలి,
- స్వయం సహాయక బృందాలు గ్రామస్థాయి ప్రతి విభాగంలో భాగస్వాములు కావాలి,
- జనగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ వివరాలు నమోదు చేసుకోవాలి,
- గూడూరు మండలం అప్పరాజుపల్లి, పడమటి తండా గ్రామసభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహా శబరిష్

తొలి సమయం మహబూబాబాద్ జూన్ 4:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం గూడూరు మండలం అప్పరాజుపల్లి,పొనుగోడు గ్రామాలలో సర్పంచ్ లు భారత్, భాస్కర్ ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు,ఈ గ్రామ సభల్లో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లావ్యాప్తంగా గ్రామ వార్డుసభలు నిర్వహించడం జరిగిందని, గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామాలలో బాల్యవివాహాల నిర్మూలన, గంజాయి మాదకద్రవ్యాల రవాణా వాడకంపై సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి నగదు ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందని అన్నారు, తద్వారా సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేసిన వారు అవుతారని అన్నారు, పంట మార్పిడి ( ) అంటే ఒకే భూమిలో వరుసగా వేర్వేరు పంటలను పండించడం. దీనివల్ల రైతులకు మరియు భూమికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి.పంట మార్పిడి ఉపయోగాలుభూమి సారాన్ని కాపాడుతుందివేర్వేరు పంటలు భూమిలోని వేర్వేరు పోషకాలను ఉపయోగిస్తాయి. అందువల్ల నేల సారం తగ్గకుండా ఉంటుంది.ఎరువుల ఖర్చు తగ్గుతుందిముఖ్యంగా పప్పుధాన్య పంటలు నత్రజనిని నేలలో పెంచుతాయి. దీంతో రసాయన ఎరువుల అవసరం తగ్గుతుంది.కీటకాలు మరియు వ్యాధులు తగ్గుతాయిఒకే పంటను మళ్లీ మళ్లీ వేస్తే వచ్చే పురుగులు, వ్యాధులు తగ్గుతాయి.కలుపు మొక్కల నియంత్రణపంట మార్పిడి వల్ల కలుపు మొక్కల పెరుగుదల తగ్గుతుంది. ఉత్పత్తి పెరుగుతుందినేల ఆరోగ్యం మెరుగుపడటంతో మంచి దిగుబడి వస్తుంది.నీటి వినియోగం అవుతుందివేర్వేరు పంటలకు వేర్వేరు నీటి అవసరం ఉండటం వల్ల నీటి వాడకం సమర్థవంతంగా ఉంటుంది, రైతుకు ఆర్థిక లాభంవివిధ పంటల ద్వారా ఆదాయం స్థిరంగా ఉంటుంది; ఒక పంట నష్టపోయినా మరో పంట ద్వారా లాభం వస్తుంది.ఉదాహరణవరి తర్వాత పప్పుధాన్యాలుమొక్కజొన్న తర్వాత పెసలు లేదా శనగలు,ఇవి పంట మార్పిడి యొక్క ముఖ్యమైన ఉపయోగాలు,వరి కొయ్యలు ( ) కాల్చడం వల్ల పర్యావరణానికి, ఆరోగ్యానికి, నేల నాణ్యతకు గణనీయమైన అనర్థాలు కలుగుతాయి. ముఖ్యంగా ఇవి గమనించాలి: గాలి కాలుష్యంవరి కొయ్యలు కాల్చినప్పుడు పెద్ద మొత్తంలో పొగ, కార్బన్ డైఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, స్మాగ్ వంటి హానికర వాయువులు విడుదలవుతాయి.ఇవి శ్వాసకోశ సమస్యలు, ఆస్తమా, అలర్జీలు పెంచుతాయి. నేల నాణ్యత తగ్గిపోవడంకాల్చడం వల్ల నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నాశనం అవుతాయి.నేలలోని సేంద్రియ పదార్థం తగ్గి, పంటల దిగుబడి మీద ప్రభావం పడుతుంది.అగ్ని ప్రమాదం ప్రమాదంనియంత్రణ లేకుండా కాల్చితే పొలాల నుంచి పక్కనున్న ప్రాంతాలకు మంటలు వ్యాపించే ప్రమాదం ఉంది. వాతావరణ మార్పు ప్రభావంకార్బన్ వాయువులు పెరగడం వల్ల గ్లోబల్ వార్మింగ్ ( ) వేగవంతం అవుతుంది.పశువులకు హానిపొలాల్లో మిగిలే కాలిన అవశేషాలు పశువులు తింటే వాటి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు.ప్రత్యామ్నాయాలు :కొయ్యలను నేలలో కలపడం ()పశువులకు ఆహారంగా ఉపయోగించడంబయోగ్యాస్ తయారీకి ఉపయోగించడంమీరు కావాలంటే, వరి కొయ్యలను ఉపయోగించి రైతులు లాభం పొందే మంచి పద్ధతులు కూడా వివరంగా చెప్పగలను.“ ” ( ) అనేది భారత ప్రభుత్వం మరియు () చేపట్టిన దేశ వ్యాప్తంగా సాగుతున్న ఒక వ్యవసాయ అవగాహన కార్యక్రమం. దీని ప్రధాన ఉద్దేశ్యం:నేల ఆరోగ్యాన్ కాపాడటం రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించడం భూమి పరీక్ష ఆధారంగా ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహిం చడం సహజ వ్యవసాయ సస్టైనబుల్ ఫార్మింగ్ పద్ధతులను రైతులకు పరిచయం చేయడం ముఖ్య లక్ష్యాలు సాలిడ్ హెల్త్ కార్డ్స్ వినియోగం నీటి సంరక్షణబ్యాలెన్స్ ఫర్టిలైజర్ యూస్ ఆర్గానిక్ & బయో ఫెర్టిలైజర్ల ప్రోత్సాహం ఉంటుందన్నారు,ఇందిరమ్మ ఇండ్ల స్థలాలను, జనగణన జరుగుతున్న వివరాలను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు,ఈ గ్రామ సభలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, తహసిల్దార్ నాగ భవానీ, మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మలిక్, ఇంచార్జీ ఎంపీడీవో పృథ్వి రాజ్, అప్రాచ్ పల్లి సర్పంచ్ భరత్ , ఉప సర్పంచ్ , పడమటి గ్రామ సర్పంచ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వాదులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నేతలను వెంటనే వదిలేయాలి

తొలి సమయం, వనపర్తి జూన్ 04

తెలంగాణ వాదులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నేతలను వెంటనే వదిలే యాలని మాజీ తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన పేరుతో అక్రమంగా నిర్బంధి స్తారా అని ఆయన ప్రశ్నించారు. ఈ సింగారానికి ముఖ్య మంత్రి పర్యటన అవసరమా అని ఆయన ప్రశ్నించారు. విపత్తుల సమయంలో పర్యటన చేయనివారు ఇప్పుడెందుకు పర్యటన అని ఆయన అన్నారు. ఇప్పటికీ కల్లాల్లో వడ్లు అలాగే ఉన్నాయి అని, రైతు భరోసా అడుగుతారనే హెలికాప్టర్ పర్యటన అని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీ ప్రజలు ఆశలు కోల్పోయారు అని ఆయన విమర్శించారు. వారు ఏదో చేస్తారు అన్న భ్రమలో తెలంగాణ ప్రజలు లేరు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఆయన చెప్పారు. భవిష్యత్తులో వారికి పరాభవం తప్పదుఅని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు పర్యటన నేపథ్యంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు.

చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌తో సాధికారత: ఎన్ఎఫ్ఐడబ్ల్యూ

తొలి సమయం, వనపర్తి జూన్ 04

చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం తోనే మహిళా సాధికారత సాధ్యమని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి గీత అన్నారు. గురువారం వనపర్తి జిల్లా ఆఫీసులో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ 72వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జెండాను ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ కళావతమ్మ ఆవిష్కరించారు. నేతలు మాట్లాడుతూ. జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో కేవలం 33% రిజర్వేషన్ కు చట్టం చేశారని, బిజెపి ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతో కలిపి పార్లమెంటులో బిల్లు పెట్టి అమలు కాకుండా అడ్డు కొట్టిందని, విడిగా మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. బిజెపి విధానాలు మాటల్లో మహిళలకు అనుకూలంగా చేతల్లో వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు.దేశంలో రాష్ట్రంలో మహిళలు, బాలికలపై హత్యాచారాలు, హత్యలు, అకృత్యాలు, వేధింపులు నానాటికి పెరుగుతున్నాయని, చాలా తక్కువ కేసుల్లో మాత్రమే శిక్షలు పడుతుండటంతో నేరాలు పెరిగిపోతున్న అన్నారు. ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జెండా కింద గ్రామ గ్రామాన మహిళలు ఏకమై మహిళలపై ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లా ఇన్చార్జ్ రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గీత, వనపర్తిపట్టణ కో కన్వీనర్ శిరీష, నేతలుశ్రీదేవి, వెంకటమ్మ, సాయి లీల, నాగమణి, వార్డు మెంబర్ సుజాత, శాన్వి, బబ్బి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనాల ఫిట్నెస్‌ను తనిఖీ చేయాలి

- ప్రతి విద్యార్థిని విద్యార్థులను ప్రభుత్వ బడులలో చేర్పించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ & మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్

తొలి సమయం మహబూబాబాద్ జూన్ 4:

గురువారం కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి ఇంచార్జ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మూర్తి, అన్ని జిల్లా ప్రధాన అధికారులతో కలిసి 18 మండలాల ఎంపీడీవోలు మండల విద్యాశాఖ అధికారులతో బడిబాట కార్యక్రమం నిర్వహణ విజయవంతం పై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లి ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులను ప్రభుత్వ మండల ప్రాథమిక, జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల, ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం అత్యాధునిక సౌకర్యాలు అత్యాధునిక విద్య నూతన టెక్నాలజీ ద్వారా విద్యను అందించడం జరుగుతుందని రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించడం కోసం ప్రత్యేక డైట్ మెనూ ప్రవేశ పెట్టడం జరిగిందని, క్రీడలు మానసిక ఉల్లాసం ప్రశాంతత వాతావరణంలో విద్యను అభ్యసించడం కోసం ప్రభుత్వ విద్యాసంస్థలు సిద్ధంగా ఉన్నాయని ఇట్టి విషయాన్ని తల్లిదండ్రులకు పిల్లలకు తెలియజేసి ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యను అభ్యసించే విధంగా కార్యక్రమాలను రూపొందించి నిర్వహించాలన్నారు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వ నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వ సూచించిన ప్రకారం టాయిలెట్స్ నిర్మించాలని అంతర్గత నిర్మాణ పనులు పూర్తి చేయాలని జూన్ 12న స్కూల్లో ప్రారంభం నేపథ్యంలో ప్రతి ఒక్కటి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు, పాఠశాలలు, వసతి గృహాలలో పనిచేయుచున్న వంట సిబ్బంది, నాలుగవ తరగతి సిబ్బంది అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారినీ ఆదేశించారు, సి డబ్ల్యూ సి,అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న పిల్లల వివరాలు, బడిఈడుకు వచ్చిన పిల్లల వివరాలను క్షేత్ర స్థాయిలో సేకరించి నమోదు చేసి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, పాఠశాలలు ప్రారంభానికి ముందే ప్రైవేటు విద్యాసంస్థలలో నడిచే వాహనాల యొక్క ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలని సూచించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్లో అన్ని విభాగాల సంబంధిత అధికారులు, మండల కేంద్రాల నుండి ఎంపీడీవోలు ఎంఈవోలు తదితరులు పాల్గొన్నారు.